CC-O. In Public Domain. Digitized by eGangotri

జై శ్రీ సంతోషమాత వ్రతం

వ్రత కల్పం, మాహాత్మ్యం, కథలు, ప్రార్థనలు, నామధ్యాన తి తో

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీ సంతోష రూపాదేవి వ్రతకల్పము

(అను) శుక్రవార వ్రతకల్పము

ఇందు శ్రీ సంతోషిమాతా వ్రతకల్పము, మహాత్మ్యము
వ్రతకథ, దండకము, ప్రార్థనలు కలవు.

రచన, సమీకరణ :

భాషాప్రవీణ : బొమ్మకంటి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి

ఉచితం ఉచితం ఉచితం

ఈ పుస్తకముతో బాటుగా పూజ చేసుకొనుటకు శ్రీ సంతోషి
మాతా చిత్రపటముతో కూడిన యంత్రరాజము ఉచితముగా ఇందు
ఇవ్వబడినది. గమనించగలరు.

SRI VIDYABHARATHI BOOK CENTRE Bharathi Street SRINGERI-577 139

ప్రచురణకర్త :

ఫోన్ : 465253

గొల్లపూడి వీరాస్వామి సన్

శ్రీ సీతారామా బుక్ డిపో

కోటగుమ్మం - రాజమండ్రి - 533 101

1999 వెల : 8-00

Sri Vidyabharathi Book Centre, Sringeri

తొలి పలుకులు

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ సంతోషిమాతా వ్రతము ఉత్తర భారత దేశమున అత్యంత ప్రచారములో ఉన్నది. అచట స్త్రీలు శుక్రవార వ్రతమను పేర దీనిని ఆచరించి, ఆ అమ్మవారి కృపచే ఆయురారోగ్య ఐశ్వర్యములతోనూ, ఐదవతనముతోనూ, చక్కటి సంతానముతోనూ, నిత్యసంతోషులై విలసిల్లుచున్నారు.

కొన్ని ప్రత్యేక నియమములను పాటిస్తూ - అమ్మవారిమీద నమ్మకముతో ఈ వ్రతము జేసినవారి కోరికలు తప్పక నెరవేరుతాయి.

ఈ వ్రతము శుక్రవారంనాడు చేయాలి. ఆరోజు స్వాతీ నక్షత్రమైవుండి తులాలగ్నంలో పూజ మొదలుపెడితే ఇంకా చాలా మంచిది. లేదా మనకుతోచిన ఏదో ఒక శుక్రవారంనాడు మొదలుపెట్టవచ్చును.

శుక్రవారం ప్రొద్దునే తలంటు నీళ్లుపోసుకుని - మంచిబట్టలు కట్టుకుని అమ్మవారిని ప్రార్థించి, యథాశక్తిని తగినన్ని పూజా ద్రవ్యములతో శ్రీ సంతోషిమాతను పూజించి దీపారాధన చేసి, కథ చదువుకొని, అక్షంతలు తలమీద వేసుకోవాలి. పట్టుదారాలతో 31 పోగుల తోరం నిర్మించి, దానికి 21 ముళ్లువేసి కలశములో వేసి పూజ చేయాలి.

ఆ విధంగా 7 వారాలుగాని, 20 వారాలు గాని, 40 వారాలు గాని, మన శక్తి ననుసరించి వ్రతము చేయవచ్చును. ఎన్నివారాలు మొక్కుకున్నామో అన్నివారాలూ అయిన తరువాత ఆ తదుపరి వారం అంటే 7 వారాలవ్రతంవారు 8వ వారం 20 వారాలవారు 21వ వారం, 40 వారాల వారు 41వ వారంనాడు ఉద్యాపన చేసుకుని తోరం ధరించినట్లయితే సర్వవాంఛలూ నెరవేరుతాయి.

వ్రతం చేస్తున్నంత కాలమూ కూడా శుక్రవారంనాడు ఆ యింట్లో ఎవ్వరు 'పులుపు' తినకూడదు. పెరుగు కూడా పులిసే ప్రమాదం వుంది కనుక పెరుగు కూడా వాడకూడదు. తీపి మాత్రమే తినాలి. అమ్మవారికి బెల్లం, గుల్ల శనగలు (శనగపప్పు) కొబ్బరిముక్కలు నివేదన చేసి ఆ ప్రసాదమును అందరికీ పంచిపెట్టాలి.

ఉద్యాపననాడు 8 మంది కన్యలకు తలంటి - తీపి పదార్థాలతో భోజనంపెట్టి పసుపు, కుంకుమ, గాజులు, రవికల గుడ్డలు, పువ్వులు, తీపిపదార్థాలు, లేదా, తీపిఫలాలూ సమర్పించాలి. నియమం తప్పకుండా వ్రతం చేస్తే సంతోషిమాతా అపరిమితంగా సంతోషించి విపరీతమైన సుఖ సంతోషాల ననుగ్రహిస్తుంది. అంతగా శక్తిలేనివారు 8 మంది కన్నెలకు - పసుపు, కుంకుమ, పప్పు, బెల్లాలూ పంచినా చాలును.

ఈ వ్రతానికి డబ్బుకన్నా భక్తి ముఖ్యము. భక్తి కుదిరితే వ్రతం చెడ్డా ఫలం దక్కుతుంది. అన్నింటికీ మన నమ్మకమే ప్రధానం. వ్రతాన్ని ఆచరించేందుకు ఏ విధంగానూ శక్తిలేనివారు ప్రతీ శుక్రవారం కథ చదువుకొని అక్షతలు తలమీద ధరించినప్పటికీ కూడా అమ్మవారి దయను పొందగలరని పెద్దలు చెబుతున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

ఇట్లు
రచయిత

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీ సంతోషమాతాదేవి వ్రతకల్పము

ఆచమనము సంకల్పము

ఆచమ్య - ఓం కేశవాయస్వాహా. ఓం నారాయణాయ స్వాహా ఓం మాధవాయస్వాహా (అని 3 సార్లు నీళ్లలోనికి పుచ్చుకొని గోవిందా (అని చేతులు పళ్లెంలో కడుక్కుని)

ఓం విష్ణవే నమః	ఓం దామోదరాయ నమః	ఓం నారసింహాయ నమః
ఓం మధుసూదనాయ నమః	ఓం సంకర్షణాయ నమః	ఓం అచ్యుతాయ నమః
ఓం త్రివిక్రమాయ నమః	ఓం వాసుదేవాయ నమః	ఓం జనార్దనాయ నమః
ఓం వామనాయ నమః	ఓం ప్రద్యుమ్నాయ నమః	ఓం ఉపేంద్రాయ నమః
ఓం శ్రీధరాయ నమః	ఓం అనిరుద్ధాయ నమః	ఓం హరయే నమః
ఓం హృషీకేశాయ నమః	ఓం పురుషోత్తమాయ నమః	ఓం శ్రీకృష్ణాయ నమః
ఓం పద్మనాభాయ నమః	ఓం అధోక్షజాయ నమః	

శ్రీకృష్ణపర బ్రహ్మణేనమః (అని కృష్ణుణ్ణి స్మరించి నమస్కరించుకోవాలి) పిదప పనుపుతో వినాయకునీ గౌరీదేవినీ చేసి, దీపము వెలిగించి)

మమోపాత్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వరీ ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే ఆస్మిన్ వర్తమాన వ్యావహారికచాంద్రమానేన ... సంవత్సరే ... అయనే ... ఋతౌ ... మాసే ... పక్షే ... తిథౌ ... వారే ... హోరే ప్రయుక్త భృగు (శుక్ర) వాసర మహాపర్వదినే పుణ్యకాలే శ్రీ సంతోషిమాతా ప్రీత్యర్థం, శ్రీ సంతోషిమాతర ముద్దిశ్య కల్పోక్త ప్రకారేణ ధ్యాన, ఆవాహనాది షోడశోపచార పూజాం కరిష్యే, తదంగ కలశ పూజాం కరిష్యే.

కలశపూజ

పై విధముగా సంకల్పం చెప్పుకొని - కలశమునకు మూడువైపులా బొట్లు పెట్టి, ఆ కలశములో అక్షతలూ గంధమూ, పుష్పములూ వుంచి, పై భాగాన్ని కుడిచేత్తో మూసి

శ్లో॥ గంగేచయమునేచైవ గోదావరీ సరస్వతి
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు।

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

(అని వీదైనా ఒక పువ్వుతో ఆ నీటిని కొద్దిగా దేవిమీదా పూజా ద్రవ్యముల మీదా, తమమీదా చల్లుకోవాలి. తర్వాత - పసుపు గణపతిమీద ఒక పువ్వును వుంచి)

ఓం గం-గణపతయే-గంధం సమర్పయామి.
ఓం గం-గణపతయే-పుష్పం సమర్పయామి.
ఓం గం-గణపతయే-ధూపం సమర్పయామి.
ఓం గం-గణపతయే-తాంబూలం సర్వోపచారాన్ సమర్పయామి.

(అని, ఆ పూజ ముగించి - అదే విధముగా పసుపు గౌరిని కూడా పూజించాలి)

పసుపు గౌరి పూజ

పసుపు గౌరికి నమస్కరించి - ఈ దిగువ విధముగా మంత్రం చెప్పుకుంటూ పూలు అక్షతలతో పూజించాలి.

మాతాపితాత్వం - గురుస్సద్గతి శ్రీ:
త్వమేవ సంజీవన హేతుభూతా
ఆవిర్భవన్ మనోవేగాత్ శీఘ్రు మాగచ్ఛ మేపుర:
యావచ్ఛుభైక హేతుభ్యాత్ మమగౌరి! వర(ప్రదే ॥

(పసుపుగౌరీ పూజానంతరం కలశంమీద సంతోషిమాతను పూజించాలి)

ధ్యానం

శ్లో॥ జయతు జయతు జననీ జన్మ సాఫల్యధాత్రీ
జయతు జయతు మాతా సామృత చషకయుక్తా
జయతు జయతు దేవీ సంత తానంద దాత్రీ
జయతు జయతు శక్తే సంతోష దేవి పరాద్యా।

శ్రీ సంతోషదేవీ మాత్రే నమ:-ధ్యాయామి -ఆవాహానం సమర్పయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆవాహనం

శ్లో॥ సంతోషిణి మహాదేవి సంతతానంద కారిణి
ఆవాహయామి త్వాం దేవి కలశోపరి శోభనే ॥

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః ఆవాహయామి ఆవాహనం సమర్పయామి.

ఆసనం

శ్లో॥ నవరత్న సమాయుక్తం సవ్యం హేమ సుఖాసనం
కల్పితం త్వంతదర్థేన స్థిరాభవ సదా ముదా ॥

శ్రీ సంతోషిదేవీ మాత్రేనమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి.

పాద్యం

శ్లో॥ పాద్యం గృహాణదేవేశీ - పవిత్రం పంకమోచకం
భక్త్యా సమర్పితం మయా భగవతి త్వం స్వీకురు ।

శ్రీ సంతోషి దేవీ మాత్రే నమః-పాదయోః । పాద్యం సమర్పయామి.

అర్ఘ్యం

శ్లో॥ దేవేశి భక్తసులభే సర్వారిష్ట నివారిణి
సమస్త పాపసంహర్త్రి గృహాణార్ఘ్యం శుభప్రదే ।

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః - హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.

ఆచమనం

శ్లో॥ కఫశ్లేష్మాదినై వార్యం - గళ శుద్ధికరం శుభం
అంతశ్శుద్ధ్యర్థ మప్యంబే ఆచమనం వినిర్మితం ॥

Sri Vidyabharathi Book Centre, Sringeri
శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః - ముఖే ఆచమనీయం సమర్పయామి.

CC-0. In Public Domain. Digitized by eGangotri

పంచామృత స్నానం

శ్లో॥ పయోదధి ఘృతోపేతం - శర్కరామధు సంయుతం
పంచామృత స్నానమిదం - గృహాణ కమలాలయే ॥

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః పంచామృతేన స్నపయామి (అని ఒక పువ్వును పంచామృతాలలో ముంచి తీసి అమ్మవారిపై చిలకరించాలి)

స్నానం

శ్లో॥ గంగాజలం సమానీతం మహాదేవ శిరస్థితం
శుద్ధోదకమిదం స్నానం గృహాణ జగదీశ్వరి ।

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః - శుద్ధోదకేన స్నాపయామి.

ఈ సమయమున టెంకాయను కొట్టి ఆ నీరు కూడా చిలకరించ వచ్చును.

వస్త్రయుగ్మం

శ్లో॥ సురార్చి తాంఘ్రియుగళేదుకూలవసన ప్రియే
వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ సురవందితే ॥

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః - వస్త్రయుగ్మం సమర్పయామి.

ఆభరణములు

శ్లో॥ కేయూర కంకణాదీని హారనూపుర మేఖలాః
విభూషణా న్యమూల్యాని గృహాణ వరవర్ణిని ।

శ్రీ సంతోషిదేవి (మాతాయై) నమః సువర్ణాభరణాని సమర్పయామి (ఆభరణములు లేనప్పుడు ఆభరణార్థం అక్షతాన్ సమర్పయామి' అని అక్షతలు వేయవచ్చును)

మాంగల్య సమర్పణం

శ్లో॥ తప్త హేమకృతం దివ్యం మాంగల్యం మంగళప్రదం
మయా సమర్పితం దేవి గృహాణత్వం శుభప్రదే ॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః - మాంగల్యాద్యా భరణాని సమర్పయామి.

CC-O. In Public Domain. Digitized by eGangotri

గంధం

శ్లో॥ శ్రీగంధం చందనోన్మి శ్రం కుంకుమాగరు సంయుతం
కర్పూలేఖ సంయుమయా భక్త్యా నిలేపితమ్ ॥
శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః - గంధం సమర్పయామి.

అక్షతలు

శ్లో॥ . అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్
హరిద్రాకుంకు మోపేతాన్ స్వీకురుష్వ మహేశ్వరి ।
శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః - అక్షతాన్ సమర్పయామి.

అథాంగపూజి

(ప్రతి నామానికి అమ్మవారిని పసుపు, కుంకుమ పువ్వులతో అర్చించాలి)

ఓం శ్రీ సంతోషరూపాయైనమః	పాదౌ పూజయామి
ఓం మహానందాయై నమః	జానునీ పూజయామి
ఓం మహాదేవ్యై నమః	ఊరూం పూజయామి
ఓం సింహమధ్యాయై నమః	కటిం పూజయామి
ఓం ప్రీతివర్ధిన్యై నమః	నాభిం పూజయామి
ఓం మోహనరూపాయై నమః	స్తనౌ పూజయామి
ఓం లలితాంగ్యై నమః	భుజద్వయం పూజయామి
ఓం కంబు కంఠాయై నమః	కంఠం పూజయామి
ఓం శక్తిప్రియాయై నమః	ముఖం పూజయామి
ఓం భక్తిప్రియాయై నమః	ఓష్ఠౌ పూజయామి
ఓం సుశీలాయై నమః	నాసికాం పూజయామి
ఓం సర్వమంగళాయై నమః	శిరః పూజయామి
ఓం సంతోష్యై నమః	సర్వాణ్యంగాని పూజయామి

Sri Vidyabharathi Book Centre, Mysore

CC-0. In Public Domain. Digitized by eGangotri

అష్టోత్తర పూజా

ఏకాదశోత్తర శతనామావళిః

ఓం శ్రీదేవ్యై నమః
ఓం శ్రీపదారాధ్యాయై నమః
ఓం శివమంగళ రూపిణ్యై నమః
ఓం శివకర్యై నమః
ఓం శివారాధ్యాయై నమః
ఓం శివజ్ఞాన ప్రదాయిన్యై నమః
ఓం అనంత రూపాయై నమః
ఓం అమలాయై నమః
ఓం అనూరాధానక్షత్రప్రియాయై నమః
ఓం అరాధన ప్రియాయై నమః 10.
ఓం ఆదిలక్ష్మ్యై నమః
ఓం భృగువాసరపూజితాయై నమః
ఓం మధురాహారసంతుష్టాయై నమః
ఓం శూలహస్తాయై నమః
ఓం సుశేషిణ్యై నమః
ఓం కమలాయై నమః
ఓం కమలారాధ్యాయై నమః
ఓం క్రమరూపాయై నమః
ఓం కుళేశ్వర్యై నమః
ఓం తరుణ్యై నమః 20
ఓం తాపసారాధ్యాయై నమః
ఓం తరుణార్క నిభావనాయై నమః
ఓం తలోదర్యై నమః
ఓం తటిద్దేహాయై నమః
ఓం తప్తకాంచన సన్నిభాయై నమః
ఓం నళీనీదళ హస్తాధ్యాయై నమః
ఓం నయపాయై నమః
ఓం వర ప్రియాయై నమః
ఓం నరనారాయణ ప్రీతాయై నమః
ఓం నందిన్యై నమః 30
ఓం నటన ప్రియాయై నమః
ఓం నాట్యప్రియాయై నమః
ఓం నాట్యరూపాయై నమః
ఓం నామపారాయణ ప్రియాయై నమః
ఓం పరమాయై నమః
ఓం పరమార్థికదాయిన్యై నమః
ఓం పరమేశ్వర్యై నమః
ఓం ప్రాణరూపాయై నమః
ఓం ప్రాణదాత్ర్యై నమః
ఓం పారాశర్యాదివందితాయై నమః 40
ఓం మహాదేవ్యై నమః
ఓం మహాపూజ్యాయై నమః
ఓం మహాభక్తసుపూజితాయై నమః
ఓం మహామహాదిసంపూజ్యాయై నమః
ఓం మహాప్రాభవశాలిన్యై నమః
ఓం మహితాయై నమః
ఓం మహిమాంతస్థాయై నమః
ఓం మహాసామ్రాజ్యదాయిన్యై నమః
ఓం మహామాతాయై నమః
ఓం మహాసత్వాయై నమః 50
ఓం మహాపాతకనాశిన్యై నమః
ఓం రాజప్రియాయై నమః
ఓం రాజపూజ్యాయై నమః
ఓం రమణాయై నమః

Sri Vidyabharathi Book Centre, Sringeri

అష్టలక్ష్మీసమేత సంతోషమాతాదేవీ యంత్రం

CC-O. In Public Domain. Digitized by eGangotri



Sri Vidyabharathi Book Centre, Sringeri

PUBLISHERS:- Gollapudi Veeraswamy Son RAJAHMUNDRY-1

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

ఓం రమణలంపటాయై నమః
ఓం లోకప్రియంకర్యై నమః
ఓం లోలాయై నమః
ఓం లక్ష్మీవాణీ సుపూజితాయై నమః
ఓం లలితాయై నమః
ఓం లాభదాయై నమః 60
ఓం లకారాకారాయై నమః
ఓం లసత్ప్రియాయై నమః
ఓం వరదాయై నమః
ఓం వరరూపాఢ్యాయై నమః
ఓం వర్షిణ్యై నమః
ఓం వర్షరూపిణ్యై నమః
ఓం ఆనందరూపిణ్యై నమః
ఓం దేవ్యై నమః
ఓం సంతతానందదాయిన్యై నమః
ఓం సర్వక్షేమంకర్యై నమః 70
ఓం శుభాయై నమః
ఓం సంతత ప్రియవాదిన్యై నమః
ఓం సంతతానందప్రదాత్ర్యై నమః
ఓం సచ్చిదానంద విగ్రహాయై నమః
ఓం సర్వభక్తమనోహర్యై నమః
ఓం సర్వకామ ఫలప్రదాయై నమః
ఓం భుక్తిముక్తిప్రదాయై నమః
ఓం సాధ్వ్యై నమః
ఓం అష్టలక్ష్మ్యై నమః
ఓం శుభంకర్యై నమః 80
ఓం గురుప్రియాయై నమః
ఓం గుణానందాయై నమః
ఓం గాయత్ర్యై నమః
ఓం గురుతోషిణ్యై నమః
ఓం గుడాన్న ప్రీతిసంతుష్టాయై నమః
ఓం మధురాహారభక్షిణ్యై నమః
ఓం చంద్రాననాయై నమః
ఓం చిత్స్వరూపాయై నమః
ఓం చేతనాయై నమః
ఓం చారుహాసిన్యై నమః 90
ఓం హరస్వరూపాయై నమః
ఓం హరిణ్యై నమః
ఓం హాటకాభరణోజ్వలాయై నమః
ఓం హరప్రియాయై నమః
ఓం హరారాధ్యాయై నమః
ఓం హర్షిణ్యై నమః
ఓం హరతోషిణ్యై నమః
ఓం హరిబృందసమారాధ్యాయై నమః
ఓం హార్షహారనీహారశోభితాయై నమః
ఓం సమస్తజనసంతుష్టాయై నమః 100
ఓం సర్వోపద్రవనాశిన్యై నమః
ఓం సమస్తజగదాధారాయై నమః
ఓం సర్వలోకైకవందితాయై నమః
ఓం సుధాపాత్రసుసంయుక్తాయై నమః
ఓం సర్వానర్థనివారిణ్యై నమః
ఓం సత్యరూపాయై నమః
ఓం సత్యరతాయై నమః
ఓం సత్యపాలతత్పరాయై నమః
ఓం సర్వాభరణభూషాఢ్యాయై నమః
ఓం నంతోషిణ్యై నమః
ఓం శ్రీ పరదేవతాయై నమః 111
ఓం శ్రీ సంతోషిమహాదేవ్యై (మాత్రే) నమః

ఏకాదశోత్తర శతనామ పూజాం సమర్పయామి.

CC-0. Vidyabharati Book Corporation.

CC-0. In Public Domain. Digitized by eGangotri

ధూపాఘ్రాణం

శ్లో॥ దశాంగం గుగ్గులోపేతం సుగంధం చ మనోహరం
ధూపం దాస్యామి తేదేవి గృహాణ సుగంధ ప్రియే ॥

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః ధూపమాఘ్రాపయామి *(అగరు వత్తులు వెలిగించాలి)*

దీపం

శ్లో॥ సప్తనింశ ద్వర్తియుక్తం గవ్యాజ్యేనసు సంయుతం
దీపం ప్రజ్వలితం దేవి గృహాణ ముదితాభవ ॥

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః దీపం దర్శయామి.

నైవేద్యం

శ్లో॥ నైవేద్యం మధురాహారం గుడశర్కర సంయుతం
చణకైశ్చ సమాయుక్తం స్వీకురుష్వ మహేశ్వరి ॥

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః గుడశర్కర సంయుతం చణాన్వితం నివేదయామి - మధ్యే మధ్యేపానీయం సమర్పయామి.

తాంబూలం

శ్లో॥ పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః తాంబూలం సమర్పయామి.

నీరాజనం

శ్లో॥ నీరాజన సమాయుక్తం కర్పూరేణ సమన్వితం
తుభ్యం దాస్యామ్యహందేవి - గృహ్యతాం హరివల్లభే ॥

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః శ్రీ కర్పూర నీరాజనం సమర్పయామి.
నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సువర్ణ మంత్రపుష్పం

శ్లో॥ పద్మాలయే పద్మకరే పద్మమాలా విభూషితే
సర్వానందమయే దేవి సుప్రీతాభవ సర్వదా ॥

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి.

ప్రదక్షిణ నమస్కారము

శ్లో॥ పద్మహస్తా వరదపాణిః సర్వే శీ సర్వమంగళా
సుధాపాత్రాభి సంయుక్తా రక్షరక్ష మహేశ్వరి ॥

శ్రీ సంతోషిదేవి మాత్రే నమః ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

1. శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః ఛత్రం ధారయామి (గొడుగు వేయాలి)

2. శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః చామరం వీజయామి (విసనకర్రతో విసరవలెను)

3. శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః గీతం గాయామి (పాట పాడవలెను)

4. శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః నాట్యం దర్శయామి (నాట్య ప్రదర్శన చేయవలెను)

5. శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః ఆందోళికాం సమర్పయామి (పల్లకిని వూరేగించవలెను)

(చివరి అయిదునూ చేయగలిగితే చేయవలెను. లేకుంటే మంత్రం చెప్పుకొని అక్షతలు వేసినచో చాలును)

ఏవం విధ సమస్త రాజోపచారాన్ - దివ్యోపచారాన్ సమర్పయామి.

అపరాధక్షమాపణ నమస్కారాన్

శ్లో॥ యస్యాః స్మృత్యాచ నామోక్త్యా తపోయజ్ఞ వ్రతాదిషు
న్యూనం సంపూర్ణతాంయాతి సద్యోవందే మహమంబికాం ॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్లో॥ మంత్రహీనం క్రియా హీనం భక్తిహీనం మహేశ్వరి
తత్సర్వం క్షమ్యతాం దేవి సంతోషి నమోస్తుతే ॥

శ్రీ సంతోషిదేవీ మాత్రే నమః అపరాధ నమస్కారాన్ సమర్పయామి.

అనయా - మయాకృత - ధ్యానావాహనాది షోడశోపచార పూజయా - భగవతీ - సర్వాత్మికా శ్రీ సంతోషిమాతా దేవతా సంప్రీతా, సుప్రసన్నా, వరదాభవతు

శ్రీ సంతోషిదేవీ మాతృ ప్రసాదం శిరసా గృహ్ణామి

(పిదప అక్షతలు చేతితో పట్టుకొని కథ చదువుకొని, ఆ అక్షతలు అమ్మ వారి పాదముల నద్దవుంచి అనంతరమున శిరస్సుపై ధరించవలెను)

CC-0. Vidyabharathi Trust Centre, Sringeri.

CC-0. In Public Domain. Digitized by eGangotri

అథశ్రీ సంతోషీ (శుక్రవార) వ్రతకథా ప్రారంభః

చాలాకాలం పూర్వం చంపక దేశంలోని శోభానగరమనే పెద్ద పట్టణములో ఒకప్పుడ్డ స్త్రీ నివసించేది. ఆమెకు ఏడుగురు కొడుకులు. ఆ ఏడుగురులోనూ ఆరుగురు ఏదో చక్కటి పనులలోను, ఉద్యోగాలలోనూ కుదురుకొని ఎంచక్కగా ధనార్జన చేస్తున్నారు. ఏడవవాడైన శ్రీకరుడు ఏపనీ చేయకుండా సోమరిపోతై, ఎర్రటి ఏగాని కూడ సంపాదనలేనివాడై వున్నాడు. అందువలన అతనిని ఎవరూ గౌరవించేవారుకాదు. చివరకు కన్నతల్లి కూడా అతనిని హీనంగా చూసేది.

సంపాదించే కొడుకులకు షడ్రసోపేతంగా రుచికరమైన భోజనాలు పెట్టి వారు తినగా మిగిలిపోయినవి - తినిపారేసినవి అయిన ఎంగిలి పదార్థాలను శ్రీకరుడికి పెట్టేది. ఆవిధంగా శ్రీకరుడు ఎంగిలి చద్దికూడే ఆహారంగా బ్రతుకుతున్నాడు.

క్రమముగా అన్నదమ్ములు ఏడుగురుకీ పెళ్లిళ్లయ్యాయి. పెద్దవాళ్లూరు గురూ వారి భార్యలతో హాయిగా కాలం గడుపుతున్నారు. సంపాదన లేనివాడూ, సోమరీ అయిన శ్రీకరుడు మాత్రం ఎంగిలితిండి తింటూ - ఆ ఎంగిలికూటినే భార్యకూ అందిస్తూ బ్రతికేస్తున్నాడు.

ముసలిది చూపిస్తున్న పక్షపాతమంతా - శ్రీకరుడి భార్యయైన కళ్యాణి కనిపెట్టింది. ఓరోజున శ్రీకరుడు - తన తల్లికి తనపై గల ప్రేమ గురించీ ఆమె తనకు పెట్టే ఆహారము గురించి గొప్పలు చెప్పుకోసాగాడు. అది విని కళ్యాణి వుండబట్టలేక - "స్వామీ! మీ తల్లిగారు మీకు ఎటువంటి ఆహారం పెడుతున్నారో తెలియక, ఇలా మాట్లాడుతున్నారు. చాటుగా కనిపెట్టి చూడండి మీకే తెలుస్తుంది" అని చెప్పింది.

'సరే! చూస్తాను. నువ్వు చెప్పినమాటలో తేడా వస్తే ఏం చేస్తానో చూడు' అని భార్యను హెచ్చరించి, శ్రీకరుడు తన తల్లి చేసే పనులన్నీ ఓకంట కనిపెట్టసాగాడు. ఒక రోజున పెద్దకొడుకులు ఆరుగురూ ధనార్జనచేసి ఇంటికి రాగానే ముసలిది వారందరికీ మృదుమధురమైనమిఠాయిలూ వగైరా పిండివంటలన్నీ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

చేసి పెట్టింది. శ్రీకరుణ్ణి పిలవనేలేదు. శ్రీకరుడు చాటుగా అంతా కనిపెడు తున్నాడు. పెద్ద కొడుకులూ, కోడళ్లూ మొత్తం పన్నెండుగురూ భోజనాలు చేసి వెళ్లాక - వాళ్ల విస్తళ్లలో పారేసిన పదార్థాలు యేరి వేరే విస్తళ్లలో పెట్టింది ముసలిది. పిదప ఏమి తెలియని దానిలాగ శ్రీకరుని గదికివెళ్లి "నాయనా! నీ అన్నయ్యలూ, వదినలూ భోజనాలు చేసేశారు. ఇంక నువ్వూ, మీయావిడా మాత్రమే మిగిలారు. వచ్చి తినండి నాయనా" అని పిలిచింది. శ్రీకరుడు విస్తరివద్దకు వెళ్లి, అందులోని పదార్థాలన్నీ తన అన్నలూ, వదినలూ తిని వదిలివేసినవేననీ, ఎంగిలి వస్తువులనీ గుర్తుపట్టాడు తల్లి విషం పెడితే - కొడుక్కి ఎంత బాధగా వుంటుంది? అలాగే బాధపడ్డాడు. తనకూ, తనభార్యకూ కూడా ఆపూట ఆకలిగా లేదని చెప్పి వచ్చేశాడు. ఆ రాత్రి శ్రీకరుడు తనభార్య దగ్గర చాలా బాధపడ్డాడు. కళ్యాణి అతనిని ఓదార్చింది.

"ప్రాణేశ్వరా! ధనమూలం ఇదం జగత్. డబ్బు లేకపోతే అందరూ ఇలాగే చూస్తారు. అన్నిటికీ మూలం డబ్బు ఇదే మీరు సంపాదనాపరులైతే మన పరిస్థితి మరోలా ఉండేది" అని హితవు చెప్పింది. భార్యమాటలు శ్రీకరుడికి నచ్చాయి. తక్షణమే ధనార్జన నిమిత్తమై కృషి చేయాలనుకున్నాడు.

మర్నాడుదయం - తల్లి దగ్గరకు వెళ్లి - "అమ్మా! డబ్బు సంపాదించడం కోసం పరాయిదేశాలకి వెళ్లాలని వుంది" అన్నాడు. "చాలా మంచిది నాయనా! వెంటనే వెళ్లిపో, (ఓపూట తిండైనా తప్పుతుంది)"అంది. శ్రీకరుడు మళ్లా భార్యను చేరాడు. అప్పుడామె పిడకలు చేయడానికి పెరట్లో పేడ నలుపుతోంది. "నేను వచ్చేదాకా - నువ్విక్కడే జాగ్రత్తగా కాలం గడుపుకో" అని చెప్పి - తన చేతినున్న వుంగరము నామె చేతికిచ్చి "నా గుర్తుగా ఇది నీ దగ్గరుంచుకో" మని చెప్పి, "మరి నీ గుర్తుగా నాకేదైనా యీయవా? అని అడిగాడు. అందుకు కళ్యాణీ "ప్రాణనాథా! మీకు ఇచ్చేందుకు నా దగ్గర ఏమీ మిగులలేదు. అయిననూ ప్రేమగా అడిగారు గనుక - కోపగించుకోకండి" అంటూ పేడ కలుపుతున్న తన చేతిని అతని వస్త్రముపై గుర్తుగా వేసింది. అతడది పేడయని భావించక, ఆమె ప్రేమనర్దము చేసుకొని, సంతోషముగా పరదేశములకు ప్రయాణ మయ్యాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐 卐

కొన్నిళ్ల కతడొక పరాయి దేశము చేరి, అందొక పట్టణమునకు వెళ్లి ఒక వ్యాపారిని కలిసి, తనకేదైనను వుద్యోగమిప్పించమని ప్రాధేయపడ్డాడు. అతని ప్రార్థనకా వ్యాపారి మనసు కరిగి "జాగ్రత్తగా యుండవలెను సుమా" అని హెచ్చరించి, శ్రీకరునకు తనవద్ద వుద్యోగము నిచ్చెను. శ్రీకరుడుద్యోగములో చేరి ఎంతయో నమ్మకముగా పనిచేయసాగెను.

అతని పనితనమునకు, విశ్వాసపాత్రతకు మెచ్చుకొనిన వ్యాపారి శ్రీకరునకు తన వ్యాపారములో కొంచెము వాటాకూడా ఇచ్చెను. శ్రీకరుడు ఇంకనూ కష్టించి పనిచేసి వ్యాపారమును లక్షలలోనికి పెంచెను. అట్లు పన్నెండు సంవత్సరములు గడచిపోయినవి. వ్యాపారి ముసలివాడైపోయెను. అందువలన తనవాటా ధనము మాత్రం తాను తీసుకుని తక్కిన వ్యాపారమంతయు శ్రీకరునకే వప్పగించి అతడు విశ్రాంతి తీసుకోసాగెను. శ్రీకరుడు స్వతంత్ర వ్యాపారస్థుడయ్యెను. అమితమైన ధనవంతుడై సుఖముగా కాలము గడపసాగెను.

ఇచ్చట అత్తవారింటి వద్దనున్న కళ్యాణికి నానాటికి బాధలు పెరిగిపోసాగెను. అత్తగారామెను కోడంట్రికము పెట్టి విపరీతమగు కష్టములపాలు చేయసాగినది ముసలిది కళ్యాణిచే ఇంటిపని యంతయు చేయించుకొని - సరిగ్గా అన్నముకూడా పెట్టెడిదికాదు. అందువలన కళ్యాణి అడవికిపోయి కట్టెలు ఏరి, అవి అమ్ముకుని, వచ్చిన దానితో జీవనాధారము గడుపుకొనసాగింది. ధనార్జనకై వెళ్లిన తన భర్త ఎప్పుడు వచ్చునా? తన కష్టములు ఎప్పుడు తీరునా అని ఆమె యెంతయో ఎదురు చూడసాగింది. ఇట్లుండగా ఒకనాడు కళ్యాణి కట్టెలు కట్టుకొని, తలపై పెట్టుకొని వచ్చుచుండగా - మధ్యలో ఆమెకు దాహము వేసినది. చేరువ గ్రామము వచ్చువరకు ఎట్లో ఓర్చుకొనినది. గ్రామములోనికి రాగానే ఒకరింటికి వెళ్లి మంచి నీళ్లడగబోయినది.

ఆ సమయముననే ఇంటివారు సంతోషిమాతా వ్రతం చేసుకొనుచున్నారు. ఆ వ్రత మహిమ చూచుచు కళ్యాణి దాహము మాటనే మరచిపోయినది. అట్లే ఆ పూజను చూచుచూ యుండి, చివరలో కథ విని ప్రసాదము తీసుకున్నది. తనకు కూడా ఆ వ్రతము చేయవలెనని కోరిక పుట్టినది. అందుచే వ్రత విధానమంతయు ఆ ఇంటివారి నడిగినది.

CC-0. Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. Public Domain. Digitized by eGangotri

అందులకా ఇల్లాలు కళ్యాణిని చూసి "సౌభాగ్యవతీ! ఇది సంతోషిమాతా వ్రతము. దీనిని ప్రతి శుక్రవారము నాడును శ్రద్ధాభక్తులతో చేయవలెను. అలా నలుబది శుక్రవారములు వ్రతముచేసి 41వ శుక్రవారమునాడు ఉద్యాపన చేసుకొనినట్లయితే ఆ అమ్మవారి అనుగ్రహంవలన - కోరిన కోరికలన్నీ తీరి, నిత్యసంతోషముతో జీవించగలుగుతారు. ఈ వ్రతం చేసేవారు శుక్రవారము నాడు పులుపు పదార్థమును మాత్రం తినరాదు" అంటూ నియమాలనూ, ఉద్యాపనా విధానమునూ తెలిపినది. కళ్యాణి ఆ విషయములన్నియు పూర్తిగా అర్థము చేసుకొని, మనసులోనే అమ్మవారిని పలుమారులు ప్రార్థించి కట్టెలమోపు నెత్తికి ఎత్తుకొని గృహోన్ముఖురాలైనది. దానితో ఒక ధనవంతురాలు ఆమెను పిలిచి "నీవు కోరిన ధనము యిస్తాను ఆ కట్టెలమోపు మాకు అమ్ముతావా!" అని అడిగింది. సరేనని కళ్యాణి కట్టెలనా కలవారికి అమ్మి డబ్బులు తీసుకున్నది. తలచుకోవడమే ఆలస్యముగా ఆ తల్లి తనను యీ రూపముగా అనుగ్రహించి కట్టెలమ్మించినదని భావించి కళ్యాణి ఆడబ్బుతోనే ఆరోజే సంతోషిమాతా వ్రతము చేయవలెనని నిశ్చయించినది. తక్షణమే విపణివీధి (బజారు)కి పోయి కావలసిన వస్తువులు కొనుక్కొని బయలుదేరినది. దారిలో ఆమెకొక దేవాలయము తారసపడినది. ఆ ఆలయమే దైవానిదని అడుగగా అక్కడివారు అది సంతోషిమాత గుడి అని చెప్పిరి. ఆమాట విని వెంటనే కళ్యాణి అంతులేని ఆనందముతో ఆ గుడిలోనికి వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకుని - అనేక రకములుగా ప్రార్థించి తాను తెచ్చిన పదార్థములన్నియూ ఆమెకు నివేదించి, ప్రసాదము పుచ్చుకొని యింటికి వెళ్లినది.

అది మొదలు - ఆమె ఎంతో నియమముగా ప్రతీ శుక్రవారము నాడును సంతోషిమాతను పూజించుచూ వ్రత నియమములను తూ.చ. తప్పకుండా పాటించుతూ కాలము గడపసాగినది. ఇలా కొన్నిరోజులు గడుపగా ఒక శుక్రవారము రాత్రి సంతోషిమాత కళ్యాణికి కలలో కనిపించి "అమ్మాయీ! ఇదిగో నీభర్త చిరునామా గల కాగిత"మని ఆమెకు ఇచ్చినది. కళ్యాణికి మెలకువ వచ్చి చూడగా - కలలో అమ్మవారిచ్చిన చిరునామా కాగితము తన ప్రక్కలోనే పడియున్నది. ఆమె ఆశ్చర్యపడి, అమ్మవారి దయకూ, మాహాత్మ్యమునకూ ఎంతగానో ఆనందపడి దేవి ఆజ్ఞ ప్రకారము ఆ చిరునామాకు భర్తకు ఉత్తరము వ్రాసినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

అట్లు కళ్యాణి ఉత్తరము వ్రాసిన అనతికాలమునకే శ్రీకరుని యొద్ద నుంచి ఆమెకు కొంచెము ధనమూ - ఉత్తరమునూ వచ్చినది. భర్తనుంచి జాబు వచ్చుటతోడనే - తన కష్టములు గట్టెక్కినవని కళ్యాణి యెంతయో ఆనందించినది.

ఇది ఇట్లుండగా తన కడగొట్టు కోడలగు కళ్యాణికి ఎక్కడ నుండియో డబ్బులూ, ఉత్తరములూ వచ్చుచున్నవన్న సంగతి అత్తగారగు ముసలిదానికి తెలిసిపోయినది. వెంటనే ఆమె తన పెద్దకోడళ్లతో కూడబలుకుకొని - అవి ఎచ్చటనుండి వచ్చుచున్నవో ఆరా తీయమని పిల్లలను పంపినారు. పిల్లలు కళ్యాణి వద్దకు వెళ్లి - "పిన్నీ! నీకు డబ్బులూ వుత్తరాలూ యెక్కడనుండి వస్తున్నాయి"? అని అడుగగా, కళ్యాణి మీ పినతండ్రి (బాబాయ్/చిన్నాన్న) గారి నుండియే వస్తున్నాయి" అని నిజము చెప్పినది. అమాయకులైన ఆ పిల్లలు ఆనందంగా తల్లుల వద్దకూ - బామ్మవద్దకూ వెళ్లి కళ్యాణి చెప్పిన సంగతిని చెప్పారు.

పిల్లల అల్లరీ ఆనందం చూశాక తమకు గూడా బిడ్డలుంటే బాగుండును గదా అనుకుంది కళ్యాణి. ఒకనాడు గుడికివెళ్లి అమ్మవారి దర్శనం చేసుకుని "నన్ను కటిక దరిద్రమునుండి తప్పించావు. నీ దయవల్ల సుఖముగానే వున్నాను. కాని స్త్రీకి మాతృత్వమే కదా ప్రధానమైనది. కాని నాకు పిల్లలు లేరు. కావున తల్లీ, నన్ను నాభర్త చెంతకు చేర్చు, మా కాపురం నిలబెట్టు, నీకు కడుపు పండేలా చేయి తల్లీ!" అని మరీమరీ ప్రార్థించింది.

ఆ భక్తురాలి ధర్మబద్ధమైన కోరికను తీర్చనెంచిన సంతోషిమాత ఒకనాటిరాత్రి శ్రీకరునకు బ్రాహ్మణ ముత్తయిదువ వేషమున కలలో కనిపించి- "శ్రీకరుడా! నీవు వివాహితుడవనియూ, యోగ్యురాలగు భార్యను నీ స్వగ్రామమునందు విడిచి వచ్చినావనియు మరచిపోయి, ధన సంపాదన ఒక్కటే జీవితముగా కాలము గడుపుచున్నావు. ఇట్లయినచో పెండ్లి యేల చేసుకొంటివి? నీ చెంతనే యుండవలెననియూ, చిలకా గోరింకలవలె కాపురం చేసుకొనవలె ననియు ఆ పిల్లకు మాత్రము కోరికలుండవా? కావున నాయనా నీవు సత్వరమే నీ స్వగ్రామమునకు ప్రయాణము కమ్ము. ఆమెనుకూడి సుఖముగా సంసారము చేసికొనుము. నేను చెప్పినట్లు చేయక నామాటను తృణీకరించిన పక్షమున నా ఆగ్రహమునకు గురి అయ్యెదవు సుమా" అని హెచ్చరించింది.

Sri Vidyabharathi Book Centre, Srirangam

CC-O. In Public Domain. Digitized by eGangotri

దానితో శ్రీకరుడు ఉలికిపడి నిదరలేచి కలలో కనిపించినదెవరో దేవతయేనని భావించి, చేతులు జోడించి - అమ్మవారిని ప్రార్థించి "తల్లీ అన్నీ తెలిసిన అమ్మవు. నా కష్టములు మాత్రము ఎరుగవా తల్లీ! ఈ వ్యాపారములో యేర్పడిన యిబ్బందుల వలన యింతకాలముగా కాలు కదపలేకపోతున్నాను. నామీద దయవుంచి - నా చిక్కులు ఎంత త్వరగా తొలిగిస్తే అంత త్వరగా నేను నా గ్రామానికి బయలుదేరుతాను. భారము నీదే భగవతీ" అని మ్రొక్కుకున్నాడు.

అతని మొర కూడా విన్నదా తల్లి ఆమె అతనిపట్ల కూడా కరుణించింది. ఆమె అనుగ్రహంవలన అతని వ్యాపారములో యేర్పడ్డ ఇబ్బందులన్నీ యిట్లే తొలగిపోయాయి. రావలసిన సొమ్మంతా చేతికి వచ్చేసింది. ఆ ధనమంతా మూటకట్టుకుని స్వప్నములో కనిపించిన అమ్మవారికి యిచ్చిన మాట ప్రకారము భార్యవద్దకు బయలుదేరాడు శ్రీకరుడు.

ఇక్కడ శ్రీకరుడు బయల్దేరగానే, అక్కడ సంతోషిమాత కళ్యాణి కలలో కనిపించినది. "అమ్మాయీ! నీభర్త నీకోసం బయలుదేరాడు. సరిగ్గా నీభర్త వచ్చేరోజున నువ్వు నీ కట్టెలమోపును మూడు భాగాలు చెయ్యి. ఒకటి నదీతీరములో వుంచు. రెండవభాగము నాగుడిలో పెట్టు. మూడవది నీతలపై ధరించి నీభర్త నీ యింటి ముందుండగా అతనికి వినబడేటట్టు మీ అత్తగారితో-

"ఓ అత్తోయ్! నాపాట్టురొట్టెలు నాకు పెట్టు, ఆకలిగా వుంది. నా చిప్పనీళ్లు నాకు పొయ్యి-దాహంగా వుంది. త్వరగా వచ్చి మోపు దించుకో, మెడ నొప్పిగా వుంది.

అని కేకలు పెట్టు అని చెప్పి-అమ్మవారు కలలోంచే మాయమైపోయారు.

శ్రీకరుడు నదీతీరంలో పడవ దిగేసరికి చాలా చలిగా వుంది. ఆ చలిలో భార్య గుర్తుకు వచ్చింది. అంతలో అక్కడ కళ్యాణి వదిలిన కట్టెలమోపు కనబడింది. శ్రీకరుడు ఆ కట్టెలను మంటవేసి చలినిపోగొట్టుకున్నాడు. అక్కడ నుండి తన పట్టణములోనికి నడుచుకుంటూ బయలుదేరాడు. పాలిమేరలోకి చేరేసరికి మధ్యాహ్నం అయిపోసాగింది. అతనికి ఆకలి వేసింది. చేరువలో సంతోషిమాత గుడి కనిపించింది. అక్కడ కళ్యాణి వదిలిన రెండవ కట్టెలమోపు

Sri Vidyabharathi Book Centre, Sringer

CC-0. In Public Domain. Digitized by eGangotri

కనిపించింది. శ్రీకరుడు సంతోషించి ఆ కట్టెలతో మంటవేసి ఆ మంటలపై వంట చేసుకొని భోజనము చేశాడు. రవ్వంత విశ్రాంతి తీసుకొని యింటికి బయలుదేరాడు.

శ్రీకరుడు గుమ్మం చేరేసరికి కళ్యాణి కట్టెలమోపుతో వచ్చి - అమ్మవారు చెప్పినట్లుగానే కేకలు పెట్టింది. శ్రీకరుడామెను గుర్తించాడు. ఆమె స్థితికి దుఃఖించాడు. ఆమె మాటలను బట్టి తనతల్లీ, అన్నలూ, వదినలూ కలిసి ఆమెనెంత కష్టపడుతున్నారో అర్థం చేసుకున్నాడు. ఆమెను కౌగిలించుకున్నాడు. కన్నీరు తుడిచాడు. ఓదార్చాడు.

కళ్యాణిని బాధలు పెట్టిన యింటిలో వుండటం ఇష్టంలేక శ్రీకరుడు వేరే క్రొత్త ఇల్లు కొనుక్కున్నాడు. కళ్యాణి అతనూ అందులో కాపురం పెట్టారు. ప్రతి శుక్రవారం సంతోషిమాత వ్రతం చేసుకుంటూ ఈ దంపతులు యెంతో ఆనందంగా జీవించసాగారు. అంతలోనే అమ్మవారి వ్రతమునకు ఉద్యాపన చెయ్యాల్సిన సమయం వచ్చింది. ఆ ఉద్యాపన ఎంతో ఘనంగా చెయ్యాలనుకుంది కళ్యాణి. అందువల్ల పాత గొడవలు విస్మరించి - అత్తగారినీ, ఆరుగురు తోడికోడళ్లనీ కూడా కూడా ఉద్యాపనకు రమ్మని పిలిచింది.

అయితే తోడికోడళ్లకి, అత్తగారికీ మాత్రం కళ్యాణి మీద కక్షపోలేదు. ఏలాగో అలాగ ఆమెను కష్టపెట్టాలనుకున్నారు. ఆమె చేసే వ్రతానికి భంగం కలిగించాలని నిర్ణయించుకున్నారు. అందుకోసమని వాళ్లు నియమం తప్పి కళ్యాణికి తెలియకుండా చాటుగా పులుపు పదార్థాలను వండుకొని తిన్నారు. అంతటితో కళ్యాణికి వ్రతభంగం జరిగిపోయిందని ఎంతగానో ఆనందించారు.

వ్రత నియమాలకు విరుద్ధంగా ఆ యింట పులుపు తిన్నందువల్ల సంతోషిమాత ఆగ్రహించింది. ఆ కారణంగా శ్రీకరునిపై లేనిపోని అభాండాలు పడ్డాయి. రాజభటులు వచ్చి శ్రీకరుణ్ని బంధించి తీసుకొని వెళ్లారు. కళ్యాణి సంతోషిమాత పాదాలపైబడి విలపించింది. తన భర్తను రక్షించమనీ, కష్టాల బారినుండి తనను కాపాడమనీ - కంటికీ మంటికీ యేకధారగా యేడ్చింది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పరమ కరుణామయియైన ఆ తల్లి కళ్యాణి నిర్దోషి కనుక ఆమెను అనుగ్రహించింది. అందువల్ల శ్రీకరుడు బంధవిముక్తుడై యింటికి చేరాడు "ఏదో పన్నుల విషయమై రాజుగారు పిలిచారనీ, తాను పన్నుకట్టి వచ్చేశాననీ మరేమీ భయంలే"దనీ చెప్పి శ్రీకరుడు కళ్యాణిని ఓదార్చాడు. తిరిగి ఆ దంపతులు ఆనందంగా సంసారం చేసుకోసాగారు.

ఒకసారి సంతోషిమాత కళ్యాణిని పరీక్షింపదలచి - పిచ్చి బిచ్చగత్తెవలె మారువేషం ధరించి, ఓచేత్తో బెల్లమూ ఓచేత్తో శనగలూ తింటూ, నోటివెంట చొంగ కార్చుకుంటూ రాసాగింది. ఆమె నోటిపైనా చేతులపైనా ఈగలు ముసురుతూ వున్నాయి. వికృతరూపంలో ఆమె కళ్యాణి యిల్లువున్న వీధికి వచ్చింది. వీధిలో పోయే పిల్లలూ, ఆడుకునే పిల్లలూ ఆమెను చూచి "రాక్షసి" అనీ, "దెయ్యం" అనీ కేకలువేస్తూ రాళ్లు రువ్వసాగారు. పిల్లలామె మీదకు విసిరిన రాళ్లన్నీ వెళ్లి కళ్యాణివాళ్ల బావలకూ - తోటికోడళ్లకూ తగలసాగాయి. దాంతో వాళ్లు కంగారుపడిపోయి, "అమ్మో! ఇదెవర్తో మాయలమారిది", లేకుంటే దానిమీదకి విసిరిన రాళ్లు మనమీద ఎందుకు పడతాయి? మనకెందుకు దెబ్బలు తగుల్తాయి?" అని ఆలోచించి భయగ్రస్తులై వీధి తలుపులు మూసివేశారు.

అది గమనించిన సంతోషిమాత ఆ ద్వారాలకేసి ఒక వంకర చూపు చూసింది. అంతే ప్రళయం వచ్చేటప్పుడు వచ్చే పెద్ద తుఫాను గాలిలాంటి గాలి వీచింది. ఇంటి తలుపులు విడివడి భళ్లున తెరుచుకున్నాయి. ఇంటిమీద పెంకులు లేచిపోసాగాయి. ఇంట్లోవాళ్లు ఆ గాలి విసురుకి సరిగా నిలబడలేక అటు ఇటూ తూలిపోతున్నారు. పైకి ఎగిరి నడవసాగారు. "చచ్చాంరా బాబోయ్" అని గావు కేకలు పెట్టసాగారు. ఈ రగడంతా విని లోపలి యింట్లోంచి కళ్యాణి బయటకు వచ్చింది. వీధివాకిట బిచ్చగత్తె రూపంలో నిలబడివున్న అమ్మవారిని పరీక్షగా చూసింది. ఆమె సంతోషిమాతయే అని అన్పించింది కళ్యాణికి. వెంటనే కళ్యాణి ఆ అమ్మ కాళ్లపైబడి "జగన్మాతా! కరుణామయీ! నేను గుర్తించాను. నువ్వు నా ఆరాధ్యదైవమైన సంతోషిమాతవేగాని, అన్యురాలవుకావు. అమాయకులైన నాబంధువులను రక్షించు, నాపరువు కాపాడు

Sri Vidyabharathi Book Centre, Siruguri

CC-0. In Public Domain. Digitized by eGangotri

తల్లి!'' అంటూ సవినయంగా ప్రార్థించడముతో అమ్మవారు శాంతించి చిరునవ్వుతో అదృశ్యురాలైపోయారు. అక్కడితో వాతావరణం ప్రశాంతముగా మారిపోయింది.

ఇంత జరిగిన తరువాత కూడా కళ్యాణి తోడికోడళ్లకు అమ్మవారిమీద నమ్మకము కలగలేదు. ఎలాగో అలాగా శ్రీకరుణ్ణి, కళ్యాణిని సర్వనాశనం చేయాలనే ఆలోచనను మానుకోలేకపోయారు. అవసరమైతే ఆ దంపతులను చంపివేయాలని కూడా నిర్ణయించుకున్నారు. చివరి కోరోజున పాలల్లో విషము కలిపి కళ్యాణికి యిచ్చారు. అమాయకురాలైన కళ్యాణి తోడికోడళ్లు ప్రేమతో యిచ్చారు గదా, త్రాగుదాం'' అని సిద్ధపడింది. అంతలోనే అమ్మవారి కృపవల్ల శ్రీకరుడు కళ్యాణిని పిలిచాడు. అందువల్ల ఆమె పాలపాత్రను అక్కడే వుంచి ముందుగా భర్తనద్దకి వెళ్లింది.

అదే సమయములో అటుగావచ్చిన శ్రీకరుడి అన్న కొడుకు ఒకడు - ఆకలిగా వుండి కళ్యాణి త్రాగకుండా అట్టేపెట్టిన పాత్రనందుకొని ఆ పాలన్నీ గబగబా త్రాగేశాడు. త్రాగడం ఆలస్యం గావుకేకలు పెడుతూ నేలపై బడిప్రాణాలు వదిలిపెట్టేశాడు. కుర్రవాడి ఆర్తనాదాలు విని అతని తల్లి అక్కడికి పరుగు పరుగున వచ్చింది. పాలపాత్రనీ కొడుకు శవాన్నీ చూసి - జరిగింది ఊహించింది. వెంటనే ''కళ్యాణే పాలల్లో విషము కలిపి తన కొడుకును చంపి వేసింది అంటూ ఊరూవాడా వినబడేలా అరుస్తూ కొడుకు శవంమీద పడి ఏడవసాగింది. అది విని ప్రజలందరూ కళ్యాణీ శ్రీకరులను నానా మాటలూ అనసాగారు.

హఠాత్తుగా మీదపడిన యీ హత్యానేరానికి అపనిందకీ ఆ దంపతులు ఎంతగానో పరితపించారు. అయినా సరే, ''అన్నింటికి ఆ తల్లే వుంది'' అన్న ధైర్యముతో మనసారా ఆ తల్లినే స్మరించసాగారు. భక్తులను రక్షించడములో భార్గవిని మించినవారు లేరు కదా! తన భక్తులు కంటతడి పెడితే ఆ తల్లి భరించదు. అమ్మవారు వెంటనే కరుణించారు. విషపానంవల్ల మరణించిన బిడ్డను బ్రతికించారు. ఆ కుర్రవాడు నిద్ర లేచినట్లుగా లేచి కూర్చున్నాడు. అంతా కలసి కళ్యాణిని, శ్రీకరుణ్ణి తిట్టడం విన్న ఆ పసికందు - ''అమ్మా! పిన్నినీ, బాబాయినీ తిట్టకండి. ఆకలిగా వుండి ఆపాలు నాకు నేనే స్వయంగా

Sri Vidyaharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్రాగాను. అంతేగాని పిన్ని నాకు యివ్వలేదు" అని చెప్పాడు. దానితో కళ్యాణి శ్రీకరులు నిర్దోషులని తేలిపోయింది. అయితే కళ్యాణికోసం పెట్టిన పాలల్లో విషం యెవరు కలిపారు? అన్నది ఆలోచించారు.

దానితో విషం కలిపిన తోటికోడలు తన రహస్యం దాగదని గుర్తించి తక్షణమే కళ్యాణి కాళ్లమీదపడి క్షమాపణ కోరుకుంది. లెంపలు వేసుకుంది. ఇంక యెప్పుడూ అటువంటి తప్పిదాలు చేయనని పదేపదే ప్రార్థించింది. భగవతి ఎంత కరుణామూర్తో, ఆమె భక్తులు కూడా అలాగే మెత్తటి మనసు కలవారై వుంటారు. అందువల్ల కళ్యాణి తన తోటికోడలును క్షమించింది. "నేను క్షమించినంత మాత్రంచేత ఏంలాభం! అంతా ఆ అమ్మవారి చలవే. వెళ్లి ఆ సంతోషిమాతను క్షమాపణ వేడుకోండి" అని కూడా చెప్పింది. అందరూ కలిసి ఆ తల్లిని ప్రార్థించారు. "జై సంతోషిమాతా" అంటూ ఆమెను స్తోత్రం చేశారు.

ఆనాటినుండి అందరూ కలిసి మెలిసి వుంటూ వచ్చారు. ఓ శుక్రవారం నాడు యేడుగురు తోటికోడళ్లూ కలసి సంతోషి మాతావ్రతం చేసుకున్నారు. పిల్లలు పుల్లటి పదార్థాలు పెట్టమని అడిగారు. అయినాసరే వ్రతనియమంకోసం వాళ్లు "పులుపు" అనేదే అందకుండా చేశారు. మధుర ఫలాదులు దక్షిణలిచ్చి, సంతోషిమాత కృపకు పాత్రులయ్యారు.

అనంతరం ఒకానొక శుభసమయానే కళ్యాణి గర్భవతి అయ్యింది. చక్కటి ముహూర్తంలో చక్కటి కుమారుణ్ణి కంది. అమ్మవారి వరప్రసాదంగా ఆ బిడ్డను ప్రేమగా పెంచుకుంటూ, సంతోషిమాత పూజలు మానకుండా చేస్తూ కళ్యాణి శ్రీకర్ దంపతులు కలకాలం సుఖ సౌఖ్య సంతోష, సంపదలతో తులతూగారు.

ఈ కథ విన్నవారికీ, చదివినవారికీ కూడా ఆ సంతోషిమాత అనుగ్రహం వల్ల సర్వసౌఖ్యాలూ కలుగుతాయి అనడంలో ఏమీ సందేహంలేదు.



Sri Vidyabharathi Book Centre, Srirangam

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ సంతోషిమాతా దండకము

శ్రీవాణి! శ్రీగౌరీ! శ్రీదేవికా రూపిణి! శ్రీశక్త్యాత్మకే! సంతోషిదేవివైయున్న యోదేవతా సార్వభౌమామణీ నిత్య సంతోషిణీ లోకసంచారిణీ, భక్త చింతామణీ, దుష్టశిక్షామణీ! మంజు భాషామణీ! పావనీ! నిన్ను వర్ణింప బ్రహ్మాదిశేషుండు మున్నోపగాలేరే! నేనెంతవాడన్ దయాసాగరీ మున్ను యాదానవానీక దుర్మార్గ ముల్ బాపగా పెక్కు రూపంబులన్, పెక్కు నామంబులన్ ఉద్భవంబందవే! తొల్లి దుర్మార్గులౌ రక్కసుల్ సొక్కిస్వర్గాది లోకంబులన్ చేరి పుణ్యాత్ములన్ గాంచి కల్లోలముల్ చేయగా దేవతానీకముల్ బాధలన్ చిక్కి తా జేయు నద్దేదియున్ గానకోయమ్మ యోదేవీ! యోశాంభవీ! శాంకరీ, కనకదుర్గా! యో కంచికామాక్షి! యోకాళీ! యోపార్వతీ! శ్రీభవానీ! దేవదేవీ యటంచున్ కడున్ దీనతన్ పొంది ఆపన్నులై వేడ యవతారముల్ దాల్చియున్ పెక్కులున్ బాహు వుల్ ఖడ్గముల్ శూలాద్యనే కాయుధాల్ పట్టి ఝంకార మొప్పార, క్రోధాగ్ని జ్వాలా ప్రకాశంబులన్ వెల్గుచున్ వచ్చు నీ మోమునున్ గాంచి ఆ రాక్షసానీక బృందము లబ్బబ్బ ఈ రూపమేనాడు జూడంగ లేదంచు యోతల్లీ! యోమాత! యోదేవీ! రక్షింపవే యటంచున్ తగన్ వేడుచున్నట్టి యవ్వారలన్ వీడి దుర్మార్గు లన్ ద్రుంచియున్ బుట్టివర్ధిల్లు నీ మానవానీక మయ్యయ్యో నీయాగ్రహంబందు నన్ గల్గగా చేసితే, కేకలార్భాటముల్ కల్గగా చేసితే, రొప్పుచున్ పెక్కులున్, పాక్కు లెక్కించితే దేహ మాయాసమున్, నొప్పులున్, తీపులున్ కల్గగన్ జేసితె నోటికారోగ్యమున్ బాపితే నోటిరుచులన్ నేత్రరోగంబులన్ గల్గగా చేసితేవారె నినుగొల్చి నీయుత్సవం బొప్పగావించియో తల్లియో దేవియంచుం కడుంబెక్కు దండంబులన్ పెట్టగన్ - జాలియున్ పొంది ఆరోగ్యమున్ పొందగంజేసితే వారు ఆరోగ్యమున్ పొంది స్నానములన్ చేసి యానంద వారాశినిన్ దాల్చి నీ యుత్సవం బొప్పగా చేయుచున్ పండ్లుపక్వాన్న పానీయముల్ మధుర భక్ష్యంబులున్ భక్తితో తెచ్చి నీ కర్పణం బొప్పగాచేయ సంతోషమున్ చెంది, సర్వార్థముల్ యిచ్చి తల్లీ సర్వార్థ సాధినీ నిత్య సంతోషిణీ భక్తరక్షామణీ! నీ

CC-O. In Public Domain. Digitized by eGangotri

CC-0. Public Domain. Digitized by eGangotri
కృపాదృష్టిచే మమ్ము కాపాడు నీకన్న మాకెవ్వరున్ వేల్పులున్నారు నిన్‌గొల్చి వారవారంబులన్ శుక్రవారంబు నీ పూజలన్ చేసి యానందమున్ బొందు చున్నంత మమ్మెల్ల బ్రోచుచున్ మా తప్పులన్ సైరించి, మెప్పుగా భావించి మా జేయు, లోపంబులేనైన కలనేని తల్లిగా భావించి రక్షించి కాపాడుమో తల్లి నిన్ను యీ రీతి స్తోత్రంబులన్ చేయు మా బిడ్డలంగాంచి, మాయాపదల్ దీర్చి, మా తల్లివై బ్రోవుమా, మా తండ్రివై గావుమా మా ఇష్టముల్ దీర్చి మమ్మెల్ల కాపాడుమా! నీయందు ఎనలేని భక్తియున్ శ్రద్ధయున్ సమకూర్చవే తల్లి! యీ దండకం బెప్పుడున్ భక్తిచే బల్కు నెవ్వరికిన్ శ్రద్ధచే మోక్షమున్ గల్గచేయగా గోరితిన్ నాదు వాక్యంబు లందున్న లోపంబులన్ ఎంచకే ప్రొద్దు నీ దాసదాసున్ నన్ను రక్షింపుమో తల్లి, ఓ తల్లీ సంతోష సామ్రాజ్య ఆనంద సామ్రాజ్య రక్షామణీ! నిత్య సౌభాగ్య సంరక్షణీ భక్తచింతామణీ! దేవీ! సంతోషి! నమస్తే నమస్తే నమస్తే నమః

దుర్గాద్వాత్రింశన్నామ మాల

దుర్గా దుర్గార్తిశమనీ దుర్గాపద్వినివారణీ
దుర్గమచ్ఛేదినీ దుర్గసాధినీ దుర్గనాశినీ ॥ 1
దుర్గతోద్ధారిణీ దుర్గనిహంత్రీ దుర్గమాపహా
దుర్గమ జ్ఞానదా దుర్గదైత్యలోక దావానలా ॥ 2
దుర్గమా దుర్గమాలోక దుర్గమాత్మస్వరూపిణీ
దుర్గమార్గప్రదా దుర్గమవిద్యాదుర్గమాశ్రితా ॥ 3
దుర్గమ జ్ఞానసంస్థాన దుర్గమ ధ్యానవాసినీ
దుర్గమోహా దుర్గమగా దుర్గమార్థస్వరూపిణీ: ॥ 4
దుర్గమాసుర సంహంత్రీ దుర్గమాయుధధారిణీ ।
దుర్గమాంగీ దుర్గమాతా దుర్గమ్యా దుర్గమేశ్వరీ ॥ 5
దుర్గభీమా దుర్గభామా దుర్గభా దుర్గధారిణీ ॥
నామావళి మిమాయస్తు దుర్గాయా మమమానవ:
పఠేత్ నద్వభయాన్నిత్యం భవిష్యతి నసంశయమ్:

Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

అమ్మవారి నామ ద్విశతి

(అమ్మవారిని రెండువందల నామములతో పూజించడం ఉత్తరాది వారి ఆచారము. అందువల్ల ఆ రెండువందల నామాలు కూడా యిక్కడ యిస్తున్నాము)

ఓం బ్రహ్మణ్యై నమః
ఓం అభయంకర్యై నమః
ఓం అసురపాటిన్యై నమః
ఓం అద్భుతరూపాయై నమః
ఓం అలంకారభూషితాయై నమః
ఓం అనంతనామ రూపాయై నమః
ఓం అష్టాదశవర్ణిన్యై నమః
ఓం అద్భుతాయై నమః
ఓం అల్పసంతోషిణ్యై నమః
ఓం అష్టమాణిక్యశోభితాయై నమః10
ఓం అలక్ష్మీన్నిరోధికాయై నమః
ఓం అచలహిమాచల మేరు సమానాయై నమః
ఓం అరుణారుణముఖాంభోజాయై నమః
ఓం అరుణకిరణాలంకృతాయై నమః
ఓం ఆనందనటనానందిన్యై నమః
ఓం ఆజ్ఞాకారిణ్యై నమః
ఓం ఇష్టసఖీప్రియాయై నమః
ఓం ఉషఃకాలదర్శనమాత్రేణ ధనప్రదాయై నమః
ఓం ఓంకార హ్రీంకారక్లీంకార్యై నమః
ఓం జనయిత్ర్యై నమః 20
ఓం కల్యాణవరూధిన్యై నమః
ఓం కజ్జలీశోభితలోచనాయై నమః
ఓం కాలరూపిణ్యై నమః
ఓం కామేశ్వరపాలిన్యై నమః
ఓం కామేశలలితానందకర్యై నమః
ఓం కృపావీక్షణ్యై నమః
ఓం కృష్ణ ప్రియాయై నమః
ఓం కృష్ణలోచన శోభితాయై నమః
ఓం కుంకుమ రేఖాతిలకాయై నమః
ఓం కోటిసూర్యసమప్రభాయై నమః30
ఓం క్రియాశక్తిరూపాయై
ఓం కుసుమప్రియాయై నమః
ఓం చమత్కారవల్ల్యై నమః
ఓం చాతుర్యనివాసిన్యై నమః
ఓం చిద్విలాసిన్యై నమః
ఓం చిత్కళారూపాయై నమః
ఓం చైతన్యరూపాయై నమః
ఓం జయద్వీక్షణమాలాయై నమః
ఓం జ్వాలారూప ప్రభాయై నమః
ఓం జ్వలితతత్త్వప్రభాయై నమః 40
ఓం జగన్మాత్రే నమః
ఓం జగన్మాతృసవిత్రూపాయై నమః
ఓం తాంబూల ప్రియాయై నమః
ఓం తాంబూలపూరితముఖాయై నమః
ఓం తమస్సంహార్యై నమః

Sri Buddha Bharati Book Centre, Srinagar

CC-0. In Public Domain. Digitized by eGangotri

ఓం త్రిమూర్తిసుందర్యై నమః
ఓం తిలకచిహ్నాంకితాయై నమః
ఓం తేజోనివర్ధిన్యై నమః
ఓం గుప్తభారరూపాయై నమః
ఓం దైవజ్ఞాయై నమః 50
ఓం దుర్లభరత్నాయై నమః
ఓం దివ్యనిగ్రహరూపిణ్యై నమః
ఓం దినాకరక్షేమంకర్యై నమః
ఓం దానప్రియంకర్యై నమః
ఓం ధ్యాన ప్రియంకర్యై నమః
ఓం ధీరరూపిణ్యై నమః
ఓం నఖసింధూర రంజితాయై నమః
ఓం నవనీత ప్రియాయై నమః
ఓం నవదుర్గాయై నమః
ఓం నవయౌవనాయై నమః 60
ఓం శోభితాయై నమః
ఓం నవీనాయై నమః
ఓం నవవిధ రూపిణ్యై నమః
ఓం నవసూత్ర శోభితాయై నమః
ఓం నవరసరాగమాలిన్యై నమః
ఓం నవరత్న రూపాయై నమః
ఓం నవాభరణాలంకృతాయై నమః
ఓం నిత్యరూపాలంకృతాయై నమః
ఓం నిర్మలరూపాయై నమః
ఓం నిజభక్త సంరక్షిణ్యై నమః 70
ఓం నిజభక్తహృదయాయై నమః

ఓం నృసింహప్రాణిన్యై నమః
ఓం నృసింహసేవితాయై నమః
ఓం నానాలంకార శోభితరూపాయై నమః
ఓం నామపారాయణ ప్రియాయై నమః
ఓం నవరూపాయై నమః
ఓం పద్మపుత్రికాయై నమః
ఓం పద్మప్రియాయై నమః
ఓం పరమాణు గర్భితాయై నమః
ఓం ప్రయోజన్యై నమః 80
ఓం నృసింహహృదయనివాసిన్యై నమః
ఓం ప్రభాసంపన్న రూపాయై నమః
ఓం ప్రభారూపాయై నమః
ఓం ప్రకాశలోచన్యై నమః
ఓం ప్రభావసంపన్ననేత్రాయై నమః
ఓం పరమార్థదాయిన్యై నమః
ఓం ప్రబోధిన్యై నమః
ఓం బ్రహ్మిణ్యై నమః
ఓం బాలాప్రేమామృతదాయిన్యై నమః
ఓం బంధుప్రియాపాలిన్యై నమః 90
ఓం బింబఫలాధరిణ్యై నమః
ఓం భారద్వాజగోత్రిణ్యై నమః
ఓం భాషాయోషితే నమః
ఓం తిలకశోభితాయై నమః
ఓం భక్తప్రియారూపాయై నమః
ఓం భక్తిస్వరూపాయై నమః
ఓం భక్తజనలోభిన్యై నమః
ఓం భక్తజనసులభాయై నమః

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఓం భృగువారజనితాయై నమః
ఓం మధురప్రియాయై నమః
ఓం మాతృరూపిణ్యై నమః
ఓం మహాయోగరూపాయై నమః
ఓం మహామాయారూపాయై నమః
ఓం స్మరణమాత్రాహ్లాదిన్యై నమః
ఓం మధురభక్షిణ్యై నమః
ఓం మాలిన్యరహితాయై నమః
ఓం మహారూపిణ్యై నమః
ఓం మధురభాషిణ్యై నమః
ఓం మృదుస్వరూపాయై నమః
ఓం మాతులప్రియాయై నమః
ఓం మాతుల శ్రేయోదాయిన్యై నమః
ఓం మధుర మంజులాయై నమః
ఓం మహాగాయత్రీరూపాయై నమః
ఓం మంగళప్రదాత్ర్యై నమః
ఓం ముహూర్తమాత్రసిద్ధిన్యై నమః
ఓం ముఖసిందూరాయై నమః
ఓం విద్యావినోదిన్యై నమః
ఓం మృదుస్వరూపాయై నమః
ఓం యుక్తస్వరూపాయై నమః
ఓం యోగయోగిన్యై నమః
ఓం రాజదర్పరూపితాయై నమః
ఓం రాజరాజసమానాయై నమః
ఓం రాగరంజిన్యై నమః
ఓం రఘుగర్భిణ్యై నమః
ఓం రామపత్నీ సంహ్లాదిన్యై నమః
ఓం రసమంజర్యై నమః
ఓం రామాయణగాయిన్యై నమః
ఓం లీలారూపాయై నమః
ఓం లీలానందరూపాయై నమః
ఓం లీలావినోదిన్యై నమః
ఓం లలితాంగిన్యై నమః
ఓం లక్ష్మీ పదలాస్యవిలాసిన్యై నమః
ఓం లక్ష్మిపదదాత్ర్యై నమః
ఓం లలిత హృదయాయై నమః
ఓం లలితాస్తోత్రప్రియాయై నమః
ఓం వివేకప్రజ్ఞానరూపాయై నమః
ఓం విబుధరూపాయై నమః
ఓం విశ్వామిత్రనందిన్యై నమః
ఓం విలాసరూపాయై నమః
ఓం వస్త్రాలంకృతాయై నమః
ఓం విరాజన్నీలలోచన్యై నమః
ఓం విధివిధాత్ర్యై నమః
ఓం వరరూపిణ్యై నమః
ఓం విరాగిణ్యై నమః
ఓం విశ్వశాలిన్యై నమః
ఓం విశ్వజనన్యై నమః
ఓం విషయాశ్రితాయై నమః
ఓం విజ్ఞానప్రదాయిన్యై నమః
ఓం వింధ్యమాలిన్యై నమః
ఓం వ్యాఘ్రేశ్వరీ రూపాయై నమః

Sri Vidyabharathi Book Centre, Srinagar

CC-0. In Public Domain. Digitized by eGangotri

ఓం విశ్వామిత్రవంశోద్భవాయై నమః
ఓం శృంగారవేషసంపన్నాయై నమః
ఓం శక్తిస్వరూపాయై నమః
ఓం శుభకర్యై నమః
ఓం శుభరక్షారూపాయై నమః
ఓం శాస్త్రీయబద్ధమాంగల్యాయై నమః
ఓం శుభలక్షణలక్షితారూపాయై నమః
ఓం శుభప్రదాయై నమః
ఓం శ్రీసూక్తప్రియాయై నమః
ఓం శుభార్చిషే నమః 160
ఓం శుభోజ్వలాంగ్యై నమః
ఓం శంకరపాదార్చనాయై నమః
ఓం సరితాయై నమః
ఓం స్వాత్మావిర్భాయై నమః
ఓం సంగీతావిర్భూతాయై నమః
ఓం సంగీతప్రియాయై నమః
ఓం సంతుష్టమానసాయై నమః
ఓం సర్వజన ప్రియంకర్యై నమః
ఓం సుధీరలలితారూపాయై నమః
ఓం సుధామృతవర్షరూపాయై నమః170
ఓం సంకుచితరూపిణ్యై నమః
ఓం సంగీతప్రియాయై నమః
ఓం సూక్ష్మశక్తిరూపాయై నమః
ఓం సూక్ష్మగ్రాహిణ్యై నమః
ఓం సూర్యసమప్రభారూపాయై నమః
ఓం సవిత్రారాధీతాయై నమః
ఓం సురాసురేశ్వరసేవితాయై నమః

ఓం సుమంగళ్యై నమః
ఓం సుధాకరరంజిన్యై నమః
ఓం సుమనోహర రూపాయై నమః180
ఓం సుప్రభావరూపాయై నమః
ఓం సువిధచారిణ్యై నమః
ఓం సూత్రత్రయాత్మికాయై నమః
ఓం సుహాసిన్యై నమః
ఓం సుజన ప్రియాయై నమః
ఓం సునూవురాయై నమః
ఓం సంధ్యార్పిత ప్రియాయై నమః
ఓం సకలసంకల్పపూర్యై నమః
ఓం సూర్యలోకస్థితాయై నమః
ఓం సర్వవందితాయై నమః 190
ఓం సర్వానంద ప్రియాయై నమః
ఓం సుప్రభాతదర్శనాయై నమః
ఓం సర్వశుభఫలప్రదాయై నమః
ఓం సర్వాకర్షణరూపిణ్యై నమః
ఓం సర్వజగద్వ్యాధికరిణ్యై నమః
ఓం హరిణప్రియాయై నమః
ఓం హరిణలోచన్యై నమః
ఓం హంసనృత్యగమన్యై నమః
ఓం హాటకస్తన్యై నమః
ఓం క్షణక్షణాలం కృతరూపాయై నమః200
ఓం క్షీరోదధి ప్రియాయై నమః
ఓం క్షణక్షణోత్సాహితాయై నమః
ఓం అలసుఫలి అని రూపాయై నమః 203

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీ సంతోషిమాతా భుజంగ ప్రయాతం

(రావణ శివతాండవ స్తోత్రం వరుసలో చదవాలి)

వధూరోజ గోత్రోధరా గ్రే చరంతం
లుఠంతం వ్లసంతం నటంతం పఠంతం
వదంతే భుజంతం మనోమర్కటం, తం
కటాక్షాళిపాశై స్సుబద్ధం కురుత్వం ॥ 1

గజాస్యష్ష డాస్యో యధాతే తధాహం
కుతోమాం నపశ్య సహోకింబ్రవీమి
సదానేత్ర యుగ్మన్యతే కార్యమస్తి
తృతీయేవ నేత్రేణ నావశ్యమాం త్వం ॥ 2

త్రబూత్థం కృతంచేత్త వస్యాంత మంబ
ప్రసీద ప్రసీద ప్రసీద కి మాసిత్
ఇతోన్యత్కిమాస్తేయశస్తేకు తస్స్యాత్
మమేదం మతం చాపి సత్యం బ్రవీమి ॥ 3

ఇయద్దీనముక్తాపి - తేస్తన్న శీతం
తత శ్శీతలాద్రేః మృషాజన్మతేభూత్
కి మత్రం సమాలంబ కాలం వృధాస్మి
ప్రపశ్యామి తేచ్చ స్వరూపం వదాహం ॥ 4

జగత్సర్వ సర్గ స్థితి ధ్వంసహేతు
స్త్వమే వాసి సత్యం త్వమేవాసి నిత్యం
త్వదన్యేషు నిత్యత్వ దేవ్యేషముక్తం
త్వ దంఘ్రి ద్వయాప్తక్షిత్తోహ్యహంబ ॥ 5

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీ సంతోషి మాతా ప్రార్ధనా గీతాలు

1. ప్రార్ధన

సాకీ:- అమ్మా .....

పల్లవి : సంతోషిమాత నీ చరణ పద్మముల సేవచేతు మమ్మా
చింతలను చేరనీయకమ్మా
పంతలను పారద్రోలవమ్మా -
అంతమున ముక్తినీయవమ్మా
స్థిరతరంబైన పసిడిబొమ్మ
గురుతుగాను ప్రతిశుక్రవారము కొలుచుచుంటి మమ్మా
మా కోర్కె తీర్చవమ్మా ॥సంతో॥

చ1:- ఫాలనేత్రి నీ దివ్య పదములా పద్మములను బోలు
నీలముల మించియుండూ కురులు
ఫాలయిన మెరయు చంద్రకళలు
చాల దీవించు నీ కరములు
మేలిమీ మేలి భూషణములు
మూలమీవె ముజ్జగముల కెల్లముక్తికాంత ప్రభుల
చాల విన్నాను నీదు కథలు ॥సంతో॥

చ2:- కంబుకంఠికంఠీరవ వాహిని కనకదుర్గతల్లి
అంబికా శ్రీలక్ష్మి విభునిచెల్లి
శాంభవీ నా మదిలో రంజిల్లి
బింబసమరూప దలతుమల్లి
అంబుజాక్షి లోకంబులగన్న అమరిన గుణవల్లి
ఆదుకొనరావె మమ్ము తల్లి ॥సంతో॥

చ3:- ఆదిలక్ష్మికి ఆడపడుచునని అందురు సుకుమారి
మాధవుని సోదరి సుకుమారి
వేదములతో చెలగట్టిగారి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాదమతి మత సంహారి
మోదముతో తలతునమ్మ చేరి
అమ్మా - ఆది అనాదియు నీవేభవాని శంఖచక్రధారీ
ఆది జగదంబ అర్ధనారీ ॥సంతో॥

చ4:- అమ్మా తళ తళతలపై హైమకిరీటము కర్ణకుండలాలు
గళంబున కంఠాభరణాలు
కంఠంబున దానకంకణాలు
అంగుళుల ముద్దుటుంగరాలు
కాళ్లకా అందెలు కడియాలు
చల్లనీ ఆచూడ్కుల చంద్రికలు
అమ్మా నీకురులు బంగారు దండవంకీలు ఎన్నో
నగలు నిన్ను వర్ణింప వశము అపలు ॥సంతో॥

2. విన్నపాలు వినవలె

పల్లవి : పాలసముద్రములోన ప్రభవించినావె -
పాలసంద్రమునుండి దరిజేర్చవే
వేదాల శిఖరాల విహరించు నీ దివ్య
పాదాలు మా శిరసుపై నుంచవే తల్లి ॥పాల॥

చ1:- కమలాన వెలసినా కరుణాలవాలా
మా హృదయ కమలాల నిలువ వదియేల
సంతోష సాగరుని ముద్దులా తనయా
తానమాడగ నీయరాదటే మమ్మందు ॥పాల॥

చ2:- ఆలించు మా మొరలు పాలించి మమ్ములా
కళ్యాణలాభాల నీయ వేమిటికని
మా జీవనావను సుక్షేమముగాను
నడిపించి మోక్షమ్ము కలిగించుమమ్మా ॥పాల॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

3. అంతా అమ్మమయం

జయ జయ సంతోషిమాతా జయ భక్తవాంఛదాతా
జయ జయ సంతోషిమాతా
ఆదివినీవే అంతము నీవే
వేదము నీవే - నాదము నీవే
నాదము నీవే - ప్రమోదము నీవే ॥జయ॥
భక్తివి నీవె - శక్తివినీవే అనురక్తివి నీవే ॥జయ॥
సత్యమునీవే - నిత్యమునీవే - సర్వము నీవే
ధర్మమునీవే - కర్మము నీవే - మర్మము నీవే ॥జయ॥
క్షేత్రమునీవే నేత్రము నీవే పాత్రం నీవే స్తోత్రం నీవే
మంత్రము నీవే గాయత్రియు నీవే
అండమునీవే పిండము నీవే - అండపిండములు రెండూ నీవే
బ్రహ్మాండమీవే - అఖిలాండమీవే - అఖిలాండమీవే
నిఖిలాండమీవే ॥జయ॥
వాణివినీవే - గౌరివినీవే - లక్ష్మివినీవే లలితవునీవే
తులసివినీవే - రాధవునీవే - దశశక్తులు నీవే
తల్లివినీవే - తండ్రివినీవే - దైవం నీవె గురువు నీవె ॥జయ॥

4. నివేదన

ప॥1:- కనవే సంతోషిమాతా - భోగాలు
గైకొనవే సంతోషిమాతా
చ1:- మా మనసులో మధురభావాలతో చేసినామే
నీకునై మధురమౌ వంటకము లివిగోనే ॥కన॥
చ2:- మాతీపి తలపుల తీరిచి దిద్దిన
రుచులతోనునివేద[illegible] ॥కన॥

Sri Vidyabharati Book Collection, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

卐 卐

చ3:- పాలపూరీ కర్జ-కోవాలు పాయసము
మాచేతనైనవి మేము చేశామమ్మా
నీచేతనైనంత దయ జూపవేయమ్మ ॥కన॥

చ4:- ఇంటింట వెలసిన ఇందిరా సుందరివి
మా హృదయ వాసినివి సంతోషి మాతవు
జాలమ్ములిక మాని జగమేలు తల్లిరో
కన్నులకు తోచవే కళ్యాణి శుభదాయి ॥కన॥

5. నైవేద్యము పెట్టేప్పుడు పాడేది

నివేదనం బిదే గొనవే - తల్లీ !
ఆ వేదన దీరగా ॥నివేదన॥
నీ పదాలనుండు మరలిపోనీ మంచిభక్తితోటి
నామది ప్రేముడితోనే చేసినాను నీపూజలు ॥నివేదన॥
ఆరగించవే తీపి భోజ్యములు
నెయ్యముమీర తీసుకోవే ఈ
నేతి వంటలను నీలాలవేణి
శుచిగా రుచిగా శుద్ధహృదయముతో
చేసినానే నాతల్లీనీకై ॥నివేదన॥
సజ్జపూరీలు బజ్జీలు నీకై
కర్జలు అన్నీ నీకొరకే
పచ్చకపూరముతో పాయసమ్మిదిగో
పసిచేతుల బోలిన తాంబూల మిదిగో ॥నివేదన॥
ఆదిలక్ష్మివి అనంతశక్తివి
అందరియింటా వెలసే దేవివి
కొందరి గుండెల నిలచేదేవి
నా సకలమ్ము నీచరణార్పిత
మమ్మా మమ్మిక ఏలుకోవే ॥నివేదన॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri
శరణుకోరి చరణ - గుణములిచ్చితిని
కరుణచూసి కనికరము చూపి
దివ్యమైన నీదయా మూలికల
సుమాళి నొకటిగ సృష్టిచేసుకో ॥నివేదన॥

6. ఉపచారములు

రావమ్మ మాయమ్మ సంతోషిమాతా
ధ్యానింతుమోయమ్మ నిను సతతమూ
రావమ్మ ఓయమ్మ సంతోషిమాతా
రమ్మనుచూ ఆవాహనచేసేము తల్లీ
ఎంచి తెచ్చిన మంచి జలముల
పాద్యమని పాదాలు కడిగి
అర్ఘ్యమొసగి సుగంధ జలముల
ఆచమనములు అర్పించామే ॥రావమ్మా॥
పాలు తేనె నెయ్యి పెరుగు చక్కెర కలిపిన
పంచామృతముల
తృప్తిగా నీకు అభిషేకమ్ము చేతుము
దివ్యనదులను తెచ్చినట్టి భవ్యజలముల
స్నాన మొసగి - ॥రావ॥
వస్త్రయుగ్మము, మధూపర్కము అందజేతుము
మంచి గంధము అలది నీకు- ॥రావ॥
మణుల ఆభరణాల నొసగి
పరిమళించే విరులతో నిన్నుపూజచేసే మమ్మురో
ధూపదీప నివేదనలతో ॥రావ॥
స్వర్ణమంత్ర పుష్పములతో
మనసునే కపురమ్ము చేసి
మంగళారతు లెత్తి పాడెదమమ్మురో ॥రావ॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri

7. సేవలు

మము బ్రోవావేమాతా - సంతోషమాతా
మము బ్రోవావే మాతా
చేసినామె తప్పులెన్నో
తెలిసి తెలియక వుడమిలోనా
తెలుసునీకు నీవారమె
మాతవై మమ్మాదుకోవె
నడకలన్నీ తప్పులే
మా పలుకులన్నీ బొంకు
చూపులా పాపాలు తల్లీ!
జన్మమే ప్రారబ్ధమాయె ॥మము॥
వాత పిత్త శ్లేష్మ తీతల వాతనాబడిపోయినాడు
మాయదేహము నమ్ముకొని
చెడినారమమ్మా నీదుసుత (తు) లము ॥మము॥
ఎల్లలోకము లేలుదానవు దొడ్డదానవు నీవేతల్లీ
బిడ్డలము మాచిన్న తప్పుల తొలగజేసి కాచుకోవే ॥మము॥

8. హారతి పాటలు

జయ జయ హారతి జయవిజయ హారతి
జితరతిశత సౌందర్య - విజయహారతి ॥జయ జయ॥
జయ జయ సంతోషిరూపా జయహో
జయ జయ సంతోష పద్మస్వరూపా
జయ జయ సంతోషరూపా జయహో
నీకు జయమంటాము మాకు
జయమొయ మంటాము
నిజభక్త నితరమున కభయకర మొసగేటి
జయకరవు నీవేలే సంతోషిమాతా ॥జయ జయ॥
జయ జయ సంతోషిరూపా జయహో
జయ జయ తాంబూలప్రియా విజయహో
జయ జయ తాంబూలముఖీ విజయహో
జయ జయ త్రిలోకమాతా విజయహో ॥జయ జయ॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

కొలువులందే నీవు - కొలువులిచ్చేది మాకే
పూజింపబడు నీవు పూజింతు నేను
పూజలో వాడేటి పూలగంధాలు
యచ్ఛితం సకలమ్ము నీవనిమరచిపోతుంటాము
హరితవు సరితవు లలితవు నీవే
భక్తి శక్తీ రెండూ నీవే ॥జయ జయ॥
జయ జయ సంతోషమాతా జయహో
జయ జయ లలితాదేవీ విజయహో
జయ జయ జయరూపా జయహో విజయహో
జయతే జయ విజయ జయ విజయహో ॥జయ జయ॥
నేనే నేననుకొందు - మరలా
నే నెవ్వరను కొందునూ
నీవుగా నిను నేను వేరుగా అనుకొని
నేనుగ నీకునే వేరుగా తలచుకొని
లోకమాయలో శోకములందే
ముబోంట్లను దరిజేర్చవే మాతా ॥జయ జయ॥
పావని పార్వతి నీవేకదా జయహో సంతోషమాతా
శాంకరి శాంభవి నీవేకదా జయహో సంతోషమాతా
వేదం నాదం మోదం సతతం నీవె సంతోషమాతా
వదలము వదలము నీపదములను
కదలము కదలము కనికరించక
కరుణజూపి మమ్మేలుకోవె తల్లీ ॥జయ జయ॥

9. పవళింపుసేవ

ప:- జోజో పాపా - సంతోషరూపా
జోజో మాలోక దీపా ॥జో॥
చ1:- ప్రొద్దుపోయిందమ్మా - నిద్దరోవే యమ్మ
సద్దుమణిగెను జగతి - ముద్దార నిద్దరపో ॥జో॥
చ2:- నిన్ను నిదురపొమ్మని - నే పాడుటేగాని
నీవు నిదురపోతే నిలుచునా లోకాలు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మా పాలితతల్లి - ఓ కల్పవల్లి
నిదుర నటియించ వేజగతికి
శుభము ఘటియింపవే జగతికి

చ3:- అశ్వత్థ దళముపై ఆడుకొనినా స్వామి
ఆరమేన నెలకొన్న అందాలరాణి
కలికిరో శార్వాణి కలకంఠి గీర్వాణి
మాతరమటే జోలనీకు పాడంగ - మాయానీవే ॥జోజో॥

చ4:- సకల మెరిగీ ఏమి తెలియనటులుంటావు
అన్ని తెలిసే ఏమి తెలియనటులుంటావు
కలకలా చూసేవు - కిలకిలా నవ్వేవు
తల్లి నీనవ్వులో మా పున్నేలు పండాలి ॥జోజో॥

చ5:- విశ్వమే బంగారు తూగుటూయెల కాగా
వేదాలు పసిమిసిమి గొలుసు లవ్వంగా
సూరీడు సన్నని హసంతికై నిలువ
జాబిల్లి నీతోడ దోబూచులాడగా
భోగిపళ్లలాగా తారకలూగ
వాణివీణ మ్రోయింప -
అజుడు వేదముల జోలపాడ
శిరస్సుపై జాబిల్లి చిన్నెదోరాడ
నటరాజే నాట్యాల నిన్ను మురిపింప ॥జోజో॥

10. శ్రీ సంతోషమాతా సోత్రలహరిక

శ్రీకరీశివాని శ్రీపదప్రదాయినీ జయే
భవాబ్ధి తరణకారకం - సమస్త భువన చాలకం
సురాసురార్చి తాంఘ్రియుగ్మ సుందరం నమోస్తుతే
హేభవాని మాతరం త్వమేవ రక్షమామకం
జన్మ జన్మకృత పాప నిక్రుంతనీ 1

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

కర్మ మర్మఛేదినీ దురాంధపటల బేధినీ ప్రశాంతి
భార్గవీ భయాపహా భవాంధ సూర్య తేజసా
హే భవాని మాతరం త్వమేవ రక్షమామకం ॥ 2

ఆశ్రితాళి పోషణం అఖిలలోకతోషణం
అఖండభాండధారణం బ్రహ్మాండమూల కారణం
విభీతలోకరక్షణం, వైరిజన మర్దనం
హేభవాని మాతరం, త్వ మేవ రక్షమామకం ॥ 3

సంతోషమూర్తి ధారిణం, సంతోషజగత్కారణం
సర్వదుఃఖవారణం, సమస్త పాపహారిణం
శుక్రవార ప్రియం సతం, శుక్లాంబర వాసనం
హే భవాని మాతరం త్వమేవ రక్షమామకం ॥ 4

సౌభాగ్యసంపద ప్రదాం సత్సుదాది దాయకం
భక్తలోక భావకం నర్వసుఖ వినిర్దేశనీం
అఖిల జగత్సేవితాం ఆనంద స్వరూపితాం
హే భవాని మాతరం. త్వమేవ రక్షమామకం ॥ 5

స్థూలసూక్ష్మ రూపిణీం, సర్వజగత్కారిణీం
సతతకృపా వర్షిణీం జననీమఘ మర్షిణీం
సర్వజనాకర్షణీం - శాత్రవదుర్ధర్షిణీం
హే భవాని మాతరం త్వమేవ రక్షమామకం ॥ 6

ఈ వ్రతమును ఆచరించాలనే కోరిక వున్నా కూడా తగినంత శక్తిలేని భక్తులు మరియు భక్తురాండ్ర నిమిత్తమై ఈ దిగువ నిత్యపూజా విధానాన్ని యిస్తున్నాము.

నియమాలను పాటిస్తూ దిగువ విధంగా పూజ చేసుకున్నప్పటికీ కూడా ఆ తల్లి అనుగ్రహానికి పాత్రులు కావడం ఖాయం, పురోహితుల నిమిత్తము లేకుండా దీనిప్రకారం పవిత్రంగా పూజ చేసుకోవచ్చును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీసంతోషమాతా నిత్య (లఘు) పూజా విధిః

ఆచమ్యః- ఆచమనము కేశవనామములతో చేసి -

ఓం శ్రీ సంతోషిమాత్రే నమః వారేవారే ప్రయుక్త శుక్రవార పూజాం కరిష్యే

(అని నీళ్లు స్పృశించి)

ఓం నమో శ్రీ సంతోషరూపాయై ఓం లం ఇతిపృథ్వీ తత్వాత్మకం గంధం సమర్పయామి *(అని గంధమును కుడిచేతి ఉంగరపు వ్రేలితో చిలకరించి)* నమః (అనుకొనవలెను).

ఓం నమో శ్రీసంతోషరూపాయై ఓం హం ఇతి ఆకాశ తత్వాత్మకం పుష్పం పూజయామి *(పువ్వును వుంచి)* నమః

ఓం నమో శ్రీ సంతోషరూపాయై ఓం యం ఇతి వాయుతత్వాత్మకం ధూపమాఘ్రాపయామి *(అగరువత్తులు లేదా సాంబ్రాణి ధూపం వేయవలెను)* నమః

ఓం నమో శ్రీసంతోషరూపాయై ఓం రం ఇతి అగ్ని తత్వాత్మకం దీపం దర్శయామి *(దీపం వెలిగించి చూపి)* నమః

ఓం నమో శ్రీ సంతోషరూపాయై ఓం వం యితి అమృత తత్వాత్మకం అమృత నైవేద్యం సమర్పయామి *(తియ్యని పాలు నివేదించి)* నమః

ఓం నమో శ్రీ సంతోషరూపాయై ఓం సం యితి సర్వ తత్వాత్మకం తాంబూలాది సర్వోపచారాన్ సమర్పయామి *(తాంబూలము, దక్షిణ, ఫలాదులను వుంచి)* నమః

అథ ద్వాదశ నామ పూజాం కరిష్యే

1. ఓం శ్రీసంతోషిణ్యై నమః	7. ఓం సౌభాగ్యదాయిన్యై నమః
2. ఓం సర్వానందదాయిన్యై నమః	8. ఓం బాలాస్వరూపిణ్యై నమః
3. ఓ సర్వసంపత్కరాయై నమః	9. మధుప్రియాయై నమః
4. ఓం సర్వేశ్వర్యై నమః	10. ఓం సుధాస్వరూపిణ్యై నమః
5. ఓం శుక్రవార ప్రియాయై నమః	11. ఓం కరుణామూర్త్యై నమః
6. ఓం శుక్రవార శ్రీమహాలక్ష్మై	12. ఓం సుఖప్రదాయై నమః

అని, పై పన్నెండు నామములు చదువుచూ పువ్వులూ అక్షతలూ చల్ల

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri
వలెను. అనంతరం గుల్లశనగపప్పులు బెల్లము మరియు అటుకులు, లేదా, మొరమరాలు నివేదించవలెను.

శ్రీ సంతోష రూపాదేవీ ప్రసాదం శిరసా గృహ్ణామి అనుకొని - పుష్పము కొప్పునందుంచుకొని, అక్షతలు శిరమున చల్లుకొనవలెను. ఈపూజ చేయు వారు శుక్రవారమునాడు పులుపు అన్నలు తినరాదు.

హారతి

జయ జయ హారతి - జయ జయ హారతి
జితరతిశత సౌందర్య రాజితకు జయ జయ హారతి
హరితకు సరితకు లలితకు కరుణాకలితకు హారతి
గాయిత్రికి సావిత్రికి సర్వలోక జనయిత్రికి - హారతి ॥జయ॥
చూచువారినిల కరుణతోనే చూచుతల్లికి
జగమేలే తల్లికి జనార్ధనుని చెల్లికి
వాణికిశర్వాణికి గీర్వాణికి విశ్వరాణికే ॥జయ॥
వదలము వదలము నీపదములను
కదలము కదలము కనికరించక
వదలము మాకిక నీ సన్నిధియే
నీవొక్కతివే మా సన్నిధిలే ॥జయ॥

అమ్మవారికి అపరాధ క్షమాపణ

శ్లో॥ మత్సమః పాతకీనాస్తి పాపఘ్నీ త్వత్సమానహి
ఏవంజ్ఞాత్వా మహాదేవీ - యథాయోగ్యం తథాకురు ॥

అర్థం : అమ్మా పాపములు చేయడములో నాకన్న గొప్పవారు లేరు. అదేవిధముగా పాపములన నాశనము చేయడములో నీకన్నా గొప్పవారు లేరు. ఈ రహస్యాన్ని దృష్టిలో వుంచుకుని - నా తప్పులన్నిటినీ నీ గొప్పతనముతో క్షమించి నీ తాహతుకు తగ్గట్టుగా నన్ను కరుణించు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భగవంతునికి భక్తునికి అనుసంధానమైనది

Sri Vidyabharathi Book Centre, Sringeri